ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 22.12.2025 సమయం. 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలంగాణాలో శీతాకాల విడిది ముగించుకుని ఢిల్లీ చేరుకున్నారు.
2. దేశం వైద్యరంగంలో చెప్పుకోదగిన ప్రగతి సాధించిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయమంత్రి అనుప్రియ పటేల్ అన్నారు.
3. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజం జయంతిని పురస్కరించుకుని ఈరోజు జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నారు.
4. తూర్పు ఉత్తరప్రదేశ్ లోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు తీవ్ర చలి సెలకొంటుందని భారత వాతావరణ విభాగం తెలిపింది.

రాష్ట్రపతి

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలంగాణాలో శీతాకాల విడిది ముగించుకుని ఢిల్లీ చేరుకున్నారు. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఈ నెల 17 నుంచి ఆమె విడిది చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి G కిషన్ రెడ్డి - రాష్ట్రపతికి హకీంపేట విమానాశ్రయంలో వీడ్కోలు పలికారు. ఆరు రోజుల పర్యటనలో రాష్ట్రాల పబ్లిక్ సర్వీసు కమిషన్ల చైర్ పర్సన్ల జాతీయ సదస్సును ప్రారంభించటంతో పాటు, భారతీయ శాంతి మార్గాల వారసత్వంపై ఒక సదస్సును కూడా రాష్ట్రపతి ప్రారంభించారు. పలువురు మంత్రులు, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పలువురు ఉన్నతాధికారులు వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

MSL

GOVT - HEALTH

దేశం వైద్యరంగంలో చెప్పుకోదగిన ప్రగతి సాధించిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయమంత్రి అనుప్రియ పటేల్ అన్నారు. న్యూఢిల్లీలోని సప్దర్ జంగ్ ఆసుపత్రిలో వర్ధమాన్ మహావీర్ వైద్య కళాశాల 7వ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ మంత్రి – గడిచిన 11 ఏళ్లలో నరేంద్ర మోది నేతృత్వంలోని ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ నుంచి మొత్తం వైద్య విధానాన్ని పటిష్టపరిచేందుకు ఉత్తమ చర్యలు చేపట్టిందన్నారు. పేద ప్రజలు, వైద్యం అవసరమైన వారికి  అందుబాటు ధరల్లోనే వైద్య ఆర్థిక రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం అనేక పథకాలు తీసుకువచ్చిందని కూడా చెప్పారు.

(అనుప్రియ పటేల్ బైట్)

2014లో 387 వైద్య కళాశాలల సంఖ్యను ప్రస్తుతం 803 కు పెంచినట్టు మంత్రి చెప్పారు. అలాగే ఎమ్.బి.బి.ఎస్ లో సీట్ల సంఖ్యను 51 వేల నుండి, లక్షా 28 వేలకు పెంచినట్టు తెలిపారు. దేశంలో ప్రాథమిక వైద్య సదుపాయాలు కల్పించేందుకు ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ల

సంఖ్యను లక్షా 78 వేలకు పెంచినట్టు కూడా మంత్రి వివరించారు.

ఎన్.ఎస్.డి.

PREZ – VB G RAM G BILL

వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) (వికసిత్ భారత్-జి రామ్ జి) బిల్లు 2025కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. ఇటీవల ముగిసిన శీతాకాల సమావేశాల్లో పార్లమెంట్ ఈ చట్టాన్ని ఆమోదించింది. ఈ చట్టం వికసిత్ భారత్ @ 2047 జాతీయ దార్శనికతకు అనుగుణంగా గ్రామీణాభివృద్ధి మౌలిక రూపకల్పనకు ప్రయత్నిస్తుంది. ప్రతి ఆర్థిక సంవత్సరంలో ప్రతి గ్రామీణ కుటుంబంలోని వయోజన సభ్యులకు 125 రోజుల వేతన ఉపాధికి చట్టబద్ధమైన హామీ ఇస్తుంది.

NSD

NATIONAL MATHEMATICS DAY

గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజం జయంతిని పురస్కరించుకుని ఈరోజు జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నారు.. శాస్త్రీయ పురోగతి, దైనందిన జీవితంలో గణితం ప్రాముఖ్యతను తెలియజేయడానికి విద్యా సంస్థలు, పరిశోధనా సంస్థలు, విద్యా వేదికలలో ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ ఆచారాన్ని భారత ప్రభుత్వం డిసెంబర్ 2011లో అధికారికంగా ప్రారంభించింది. రామానుజన్ ఈ విభాగానికి చేసిన అసాధారణ కృషికి గుర్తింపుగా డిసెంబర్ 22ని జాతీయ గణిత దినోత్సవంగా పాటిస్తున్నారు. మరుసటి సంవత్సరం 2012ని దేశవ్యాప్తంగా జాతీయ గణిత సంవత్సరంగా జరుపుకున్నారు.

NSD

DPD:

కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన పబ్లికేషన్స్ డివిజన్ ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్ భూపేంద్ర కైంతోలా హైదరాబాద్ లోని  ప్రచురణల విభాగం కార్యాలయంలో నాలెడ్జ్

కార్నర్ ను ప్రారంభించారు. DPD ప్రచురిస్తున్న పుస్తకాలు అందరికీ అందుబాటులో ఉండాలనీ, నాలెడ్జ్ కార్నర్ అందుకు దోహదపడుతుందనీ చెప్పారు.

(Soundbyte- PrDG)

ఈ సందర్భంగా ఆయన సమాచార ప్రసార శాఖ IIS అధికారులతో సమావేశం అయ్యారు.

MSL

సర్వీస్

ఇండియన్ పోస్ట్స్ అండ్ టెలికమ్యూనికేషన్స్ అకౌంట్స్ అండ్ ఫైనాన్స్ సర్వీస్ తన 51వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఈరోజు న్యూఢిల్లీలో సంచార్ లేఖ దివస్‌గా జరుపుకుంది. కమ్యూనికేషన్ అకౌంట్స్ కంట్రోలర్ జనరల్ వందన గుప్తా ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, గడిచిన ఐదు దశాబ్దాలుగా టెలికమ్యూనికేషన్, పోస్టల్ సర్వీస్ సేవల గురించి వివరించారు. ఈ సందర్భంగా, కమ్యూనికేషన్ ఫైనాన్స్ సమ్మిట్ నిర్వహించారు.

ఎన్‌ఎస్డీ

కైట్

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ లో వచ్చే నెల 13వ తేదీ నుంచి నిర్వహించనున్న పతంగుల పండుగ (కైట్ ఫెస్టివల్) ఏర్పాట్లపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఈరోజు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన - హైదరాబాద్ సాంస్కృతిక వైభవం ప్రతిబింబించేలా కైట్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించాలని అన్నారు. హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువుల వద్ద ఈ కైట్ ఫెస్టివల్ ను నిర్వహించాలన్న ముఖ్యమంత్రి ఆకాంక్షను సిఎస్ తెలియజేశారు.

దీని ద్వారా నగరంలోని నీటి వనరుల పునరుద్ధరణలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడం లక్ష్యమని ఆయన అన్నారు.

జీఎస్

COURT ED-SONIA RAHUL

నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన పిటీషన్ పై స్పందించాల్సిందిగా ఢిల్లీ హైకోర్టు కాంగ్రెస్ నాయకులు సోనియాగాంధి, రాహుల్ గాంధి, ఇతరులను కోరింది. మనీల్యాండరింగ్ కు పాల్పడ్డారని ఆరోపిస్తూ ఈడి – కోర్టులో పిటీషన్ దాఖలు చేయగా జస్టిస్ రవీందర్ దూదేజ - కాంగ్రెస్ నాయకులు సోనియాగాంధి, రాహుల్ గాంధి, సుమన్ దూబే, శ్యామ్ పిట్రోడా, డోటెక్స్ మెర్కండైజ్ ప్రైవేట్ లిమిటెడ్, సునీల్ బండారిలకు నోటీసులు జారీ చేశారు. కాగా, ఈ కేసుపై హైకోర్టు వచ్చే ఏడాది మార్చి 12న తదుపరి విచారణ జరుపుతుంది.

ఎన్.ఎస్.డి.

COURT GOA FIRE

ఈ నెల 6వ తేదీన గోవాలోని ఒక నైట్ క్లబ్ లో ఘోర అగ్ని ప్రమాదం జరిగి 25 మంది మరణానికి దారి తీసిన సంఘటనకు సంబంధించి క్లబ్ యజమానులు సౌరభ్ లూత్రా, గౌరవ్ లూత్రాలకు గోవా కోర్టు ఐదు రోజుల పోలీసు కస్టడీని పొడిగించింది. ఈ సోదరులిద్దరు సంఘటన జరిగిన తరువాత ఈ నెల 17న థాయిలాండ్ కు పారిపోయారు. ఈ క్లబ్ కు మరొక ఓనరు అజయ్ గుప్తాకు కూడా కోర్టు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది.

ఎన్.ఎస్.డి.

IMD-WEATHER

తూర్పు  ఉత్తరప్రదేశ్ లోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు తీవ్ర చలి నెలకొంటుందని భారత వాతావరణ విభాగం తెలిపింది. బీహార్, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్ లలో

కూడా ఇటువంటి పరిస్థితులే నెలకొని వుంటాయని ఆ శాఖ పేర్కొంది. ఢిల్లీ, హర్యానా, ఛండీగడ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లధాక్, త్రిపుర, ఒడిషా, రాజస్థాన్, ఉత్తరాఖండ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఈశాన్య రాష్ట్రాల్లో ఈరోజు దట్టమైన పొగమంచు అలుముకుంటుందని ఐ.ఎమ్.డి పేర్కొంది.

ఎన్.ఎస్.డి.

WOMEN'S T20 CRICKET

టి-20 మహిళా క్రికెట్ ఐదు మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా విశాఖపట్నంలో రేపు భారత్ – శ్రీలంక జట్ల మధ్య రెండవ మ్యాచ్ జరుగుతుంది. ఆ మ్యాచ్ సాయంత్రం 7 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ సిరీస్ లో భారత్ 1-0 ఆధిత్యంతో కొనసాగుతోంది.

ఎన్.ఎస్.డి.

**GOVT - HEALTH**

Union Minister of State for Health and Family Welfare Anupriya Patel has said that the country has witnessed a profound transformation in its healthcare landscape under the Narendra Modi government in the past eleven years. The Minister said, the government has made its best efforts to strengthen the entire healthcare system from primary to tertiary healthcare. Addressing the 7th Convocation Ceremony of Vardhman Mahavir Medical College and Safdarjung Hospital in New Delhi today, Mrs Patel said, the aim of the the government is to make healthcare accessible and affordable with quality. She said, the government is running several schemes to provide financial protection to the poor and needy population.

(Byte - Anupriya Patel)

The Minister said that the number of medical colleges has increased from 387 in 2014 to 803 and the the MBBS seats also gone up from 51 thousand to one lakh 28 thousand seats. Mrs Patel said that one lakh 78 thousand Ayushman Aarogya Mandir are operational across the country to provide basic primary Health Care facility.

## NATIONAL MATHEMATICS DAY

National Mathematics Day will be observed today to commemorate the birth anniversary of Srinivasa Ramanujan, one of India’s most

influential and globally recognised mathematicians. The day will be marked across educational institutions, research bodies and academic forums to highlight the importance of mathematics in scientific progress and everyday life. The observance was formally instituted by the Government of India in December 2011, and December 22 was designated as National Mathematics Day in recognition of Ramanujan's extraordinary contributions to the discipline. The following year, 2012, was observed nationwide as the National Mathematics Year, giving further institutional push to mathematical learning and research. December 22 marks the birth of Srinivasa Ramanujan, whose work continues to influence modern mathematics more than a century later.

**COURT GOA FIRE**

A Goa court today extended by five days the police custody of Saurabh Luthra and Gaurav Luthra, owners of the Birch by Romeo Lane nightclub where a devastating fire on 6th this month resulted in 25 deaths. The siblings had fled to Thailand after the incident and were deported from that nation on 17th December. The court has extended the police custody of Luthra brothers by five days. The Anjuna police has registered a case against them for culpable homicide not amounting to murder and other offences. The court has also remanded in judicial custody Ajay Gupta, another owner of the ill-fated club, as the police did not seek extension of his custody. Eight persons have been arrested so far, while police have initiated the process for issuance of a Blue Corner Notice against British national Surinder Kumar Khosla, an accused who has fled to the United Kingdom.

**BANGLADESH VIOLENCE**

Leaders of minority organisations in Bangladesh have accused the Mohammad Yunus led interim government of failing to stop violence, killings and persecution targeting religious and ethnic minorities. The allegations were made today during a human chain organised by the Minority Unity Front in Dhaka. Speakers said inadequate investigations and lack of justice has created widespread fear, particularly among minority communities, ahead of the upcoming national election. They also raised concerns over attacks on media houses and cultural institutions. Protesters demanded a proper investigation into killing hindu garment worker Dipu Chandra Das and accountability for those responsible, warning that continued inaction could further endanger minority communities. Labour and human rights groups, including the Workers' Safety Forum also formed a human chain demanding speedy trial in Dipu Chandra Das's murder.

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast severe cold day conditions at isolated places over East Uttar Pradesh today. Places over Bihar, Jharkhand, Madhya Pradesh and West Uttar Pradesh are also expected to experience cold day today. IMD further predicted dense fog conditions today over Delhi, Haryana, Chandigarh, Himachal Pradesh, Jammu and Kashmir, Ladakh, Tripura, Odisha, Rajasthan, Uttarakhand and north-eastern states. The Weather agency further predicted dense to very dense fog very likely at isolated places over Punjab and Uttar Pradesh.

Meanwhile, the air quality in Delhi-NCR continues to remain in the Very Poor category. According to the Central Pollution Control Board, the average Air Quality Index (AQI) of the National Capital was recorded at 369 as of 1 PM today.

**WOMEN'S T20 CRICKET**

In Women's Cricket, second T20 game of the five-match series between India and Sri Lanka will be played in Visakhapatnam tomorrow. The match is scheduled to begin at 7 pm IST. The hosts have taken 1-0 lead in the series. Indian team led by captain Harmanpreet Kaur had defeated Sri Lanka by eight wickets in the opening T20 match in Visakhapatnam last night.